క్లుప్తంగా

విద్యార్థులకు క్రీడాపోటీలు



మహబూబ్‌నగర్ క్రీడలు: శ్రీసరస్వతీ విద్యాపీఠం పాలమూరు విభాగ్ ఆధ్వర్యంలో స్థానిక బండమీదిపల్లిలోని శిశుమందిర్‌లో సోమవారం జిల్లాస్థాయి క్రీడాపోటీలు (ఖేల్ ఖూద్) నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు యుగేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నుంచి అఖిలభారత స్థాయి వరకు ప్రతి ఏడాది విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

భూ తగాదాపై ఫిర్యాదు

జడ్చర్ల: పట్టణ శివారులో ఏర్పాటు చేసిన వెంచర్‌లో సోమవారం కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా హద్దు రాళ్లను తొలగించారని వెంచర్ నిర్వాహకుల ప్రతినిధి విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వెంచర్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యం చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇద్దరికి గాయాలు



అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి శివారులో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. అడ్డాకుల మండలం దుబ్బపల్లికి చెందిన శ్రీను, చంద్రకళ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. ఈక్రమంలో స్వగ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనంపై హైదరాబాద్ వెళ్తుండగా కొమిరెడ్డిపల్లి సమీపంలో ముందు వెళ్తున్న వాహనం సడన్ బ్రేక్ వేయడంతో దాని వెనకాలే ఉన్న ద్విచక్రవాహనం ఢీకొట్టుకుని ఇద్దరు కిందపడ్డారు. చంద్రకళ కాలు విరగగా, శ్రీను స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఎల్‌అండ్‌టీ అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి జిల్లా కేంద్రానికి తరలించారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

మద్దిమడుగుకు బయలుదేరిన భక్తులు



గండీడ్: మండలంలోని వెన్నాచేడ్‌లో పలువురు హనుమాన్ మాలధారణ చేసిన భక్తులు సోమవారం స్థానిక హనుమాన్ ఆలయంలో ఉదయం అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఇరుముడి కట్టుకుని మద్దిమడుగుకు బయలుదేరారు. ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి సమర్పించి దీక్షలు విరమించనున్నారు. కార్యక్రమంలో వెంకట్‌రాములు, రమేష్, సాయితేజ తదితరులు ఉన్నారు.

కారెం శివాజీ జన్మదిన వేడుకలు

మహబూబ్‌నగర్ రూరల్: తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు కారెం శివాజీ జన్మదిన వేడుకలను జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య, చెన్నకేశవులు, చలపతి, రఘునాథ్, నాయకులు పాల్గొన్నారు.

నాన్‌టీచింగ్ ఉద్యోగి మృతికి నివాళి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ ఆదివారం క్యాన్సర్‌తో మృతి చెందారు. పీయూ నాన్‌టీచింగ్ సిబ్బంది ముఖద్వారం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన మృతిపై పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణయ్య, అధ్యాపకులు రాజశేఖర్, కరుణాకర్ రెడ్డి, నాన్‌టీచింగ్ సిబ్బంది రామ్మోహన్, నారాయణరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

అడ్డాకుల: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మంజుల ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు సభకు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.



మహబూబ్‌నగర్‌లో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం తదితరులు



ఎంబీ చర్చిలో భక్తిగీతాల ఆలపిస్తున్న గాయక బృందం



జడ్చర్లలో ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

వైభవంగా క్రిస్మస్ వేడుకలు

- భక్తిశ్రద్ధలతో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- జిల్లా కేంద్రంలో పండుగ సందడి



అడ్డాకుల చర్చిలో..



దేవరకద్రలో పాస్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు



రెమా చర్చిలో మున్సిపల్ కార్మికులకు బహుమతులు, నగదు అందజేస్తున్న పాస్టర్



జిల్లా కేంద్రంలో ప్రార్థనకు హాజరైన క్రైస్తవులు



జడ్చర్ల చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్



మెథడిస్ట్ చర్చిలో ప్రసంగిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్



క్రిస్మస్ సందేశాన్ని ఇస్తున్న పాస్టర్ పరంజ్యోతి

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా వ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవులు జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. క్రీస్తు మహిమలను పాటల ద్వారా కొనియాడారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఎంబీసీ చర్చిలో..

జిల్లా కేంద్రంలోని కల్వరి మెన్నోనైట్ బ్రదరన్ (ఎంబీసీ) చర్చిలో క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మేనేజింగ్ కమిటీ చైర్మన్, పాస్టర్ రెవ.ఎస్.వరప్రసాద్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ రెవ.చిరంజీవి ముఖ్య ప్రసంగీకుడిగా హాజరై విశ్వ మానవ కల్యాణాన్ని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం క్రీస్తూ సందేశం ఇచ్చారు. క్రీస్తూ పుట్టుక ప్రపంచ మానవాళికి శుభదినమని అన్నారు. చర్చి గాయక బృందం భక్తిగీతాలు అలరించాయి.

వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే

ఎంబీసీ క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, డీకే అరుణ, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ఎన్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కల్వరి ఎంబీసీ చర్చి వైస్ చైర్మన్ బీఐ.జేకబ్, కార్యదర్శి జేఐ.డేవిడ్, కోశాధికారి టీఏ.స్టీఫెన్, వినోద్‌కుమార్, బెనహర్, టైటస్ రాజేందర్, బండ సునీల్, సుజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎక్లేషియా, మెథడిస్ట్, షాలెం, బెథస్థ తదితర చర్చిల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక హౌసింగ్‌బోర్డులోగల రెమా వర్షిప్ చర్చిలో పాస్టర్ పరంజ్యోతి అధ్యక్షతన క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ప్రసంగిస్తూ క్రిస్మస్ అంటేనే సంతోషం అని అన్నారు. విశ్వాసులంతా ఈ ప్రత్యేకమైన రోజున క్రీస్తును ఆరాధిస్తారని ఆయన గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు నగదు, బహుమతులు అందజేసి వారి క్షేమం కోసం ప్రార్థనలు చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో క్రిస్టియన్‌కాలనీలోని తన నివాసంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌కట్ చేశారు. పాస్టర్ ఏసుపాదం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నిరుపేదలకు అన్నదానం

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సోమవారం సద్దల్‌గుండ్‌కు చెందిన దాసరి శామ్యూల్, దాసరి సుందర్, క్రాంతికిరణ్, బెంజమెన్, డీఆర్‌వీ ప్రసాద్ రావు తదితరులు స్థానిక క్రిస్టియన్‌పల్లిలో నిరుపేదలకు అన్నదానం చేశారు. అక్కడి చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేశారు. 10 ఏళ్ల నుంచి క్రిస్మస్ పండుగతోపాటు ఇతర రోజుల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు దాసరి సోదరులు తెలిపారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

అడ్డాకుల: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఎంబీ చర్చిలో భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. పాస్టర్ చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చర్చిలో కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ చంద్రశేఖర్ సందేశమిస్తూ అందరు ఏసుమార్గంలో నడవాలని, బోధనలు ఆచరనీయమన్నారు. కార్యక్రమంలో మార్క్, ఆనందం, డేవిడ్, దానేలు, రాములు, శ్యాం, దేవన్న మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలో క్రైస్తవులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని యంబీ బేతని చర్చిలో ఆరాధన కార్యక్రమాలు చేపట్టారు. వేడుకల్లో కడపకు చెందిన రెవ.బాబురావు హజరై క్రిస్మస్ సందేశం వినిపించారు. ప్రేమ, శాంతి, కరుణ అందించాలని కరుణామయుడైన ఏసుక్రీస్తు లోకానికి తెలియజేశాడన్నారు. వేడుకల్లో సంఘ కాపరి విలియంబూత్, సంఘ అధ్యక్షుడు ఫిలమోన్, కార్యదర్శి తిమోతి, కోశాధికారి విద్యాసాగర్‌లతోపాటు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. క్రీస్తురాజు దేవాలయంలో అర్ధరాత్రి కేక్‌కట్‌చేసి సంబరాలు జరిపి ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యంబీ సెంటినరి చర్చి, పెంథకోస్ట్ చర్చిలోనూ ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవాబుపేట: మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీగలపల్లిలో వైఎస్ఆర్‌టీపీ జడ్చర్ల కన్వీనర్ మరియమ్మ పాల్గొని అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మిడ్జిల్: మండల కేంద్రంతో పాటుగా వాడ్యాల్, మున్ననూర్, చిల్వేర్, రాణిపేట్, మల్లాపూర్‌లో సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు.

జడ్చర్ల: సిగ్నల్‌గడ్డలోని క్రీస్తురాజు దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫాదర్ సింగారెడ్డి, ఫాతిమారెడ్డి, లూర్దు రెడ్డి, బాలరాజు, ఆరోగ్యరెడ్డి, కస్పారెడ్డి పాల్గొన్నారు.

రాజాపూర్: మండలంలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని చర్చిలో వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లోని క్రైస్తవులు మహమ్మదాబాద్ చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రాములు, వైస్‌ఎంపీపీ ఈశ్వరయ్య, జితేందర్‌రెడ్డి, నారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని ఎంబీ చర్చిలో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. పాస్టర్ లూథర్‌ఫర్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బైబిల్ వచనాలు వినిపించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తితో గీతాలు పాడారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మంతు, కొండలు తదితరులు పాస్టర్‌ను సన్మానించారు.



బాదేపల్లి క్రీస్తురాజు చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



మహమ్మదాబాద్‌లో..



మిడ్జిల్‌లో..

రైల్వేగేటు సమస్య పరిష్కరిస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: పట్టణ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న గేటు సమస్యను త్వరలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో వ్యాపారులు, ప్రజలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సందర్భంలో వారితో మాట్లాడారు. ఆర్ఓబీకి రెండు సరీస్ రోడ్లను వేయించడానికి, ఆర్వోబీ రెండు వైపుల బస్సులు యూ టర్న్ తీసుకోడానికి రోడ్లను వెడల్పు చేయించే పనులు చేపట్టడానికి ఆర్‌అండ్‌బీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని బస్సులు బస్టాండ్‌లోకి వచ్చిపోయే విధంగా చూస్తామని చెప్పారు. అండర్ పాస్ విషయంలో రైల్వే అధికారులతో మాట్లాడుతామని వ్యాపారులకు హామీ ఇచ్చారు.

రాజ్యాంగం దృష్టిలో అందరూ సమానమే



మహబూబ్‌నగర్‌లో మనుస్మృతి ప్రతులను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: దేశంలో అసమానతలకు కారణమైన మనుస్మృతి ప్రతులను కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల కుర్మయ్య, పట్టణ అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ.. అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మహాద్ చెరువులోని నీటిపై దళితులకు కూడా హక్కు ఉందని చాటిచెప్పి సమావేశం సందర్భంగా మనుస్మృతి పత్రాలను తగలబెట్టారని గుర్తుచేశారు. మెజార్టీ ప్రజల హక్కులను దోచుకుని మైనార్టీ జనం సుఖభోగాలను అనుభవించడానికి మనుస్మృతి అమల్లోకి వచ్చిందని తెలిపారు. దళితులు, మహిళల హక్కులు హరించిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనుస్మృతి అమలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగం దృష్టిలో పౌరులందరూ సమానమే కానీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, మహిళలపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి మనుధర్మశాస్త్రం ఆటంకంగా ఉందని ఆనాడు అంబేద్కర్ దాని ప్రతులను దహనం చేశారని గుర్తుచేశారు. స్త్రీని తక్కువ చేసి చూపించే భావజాలాన్ని పెంపొందించింది మనుధర్మమేనని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.కురుమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, వేణు, భరత్, నందు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: కేవీపీఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో మనుస్మృతి పత్రాలు దహనం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఏడబ్ల్యూయూ జిల్లా అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ.. అంబేద్కర్ లాంటి మహనీయుల పోరాటం వల్ల చెరువు నీళ్లలో దళితులకు వాటా ఉందని, 1927 డిసెంబర్ 5న తేల్చిచెప్పిన సందర్భంగా నాటి స్ఫూర్తితో మనుస్మృతి ప్రతులు దహనం చేశామన్నారు. నేడు దేశవ్యాప్తంగా బీజేపీ హయాంలో దళితులు, గిరిజనులపై దాడులు పెరిగిపోయాయన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేసి సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి ఉపాధి హామీ పథకాన్ని పేదలకు అందకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో శంకర్, బాల్‌చెన్నయ్య, మున్నా, జయరాములు పాల్గొన్నారు.

అయోధ్య అక్షతలకు పూజలు



మూసాపేటలో అక్షతల ఊరేగింపు

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని శివ మారుతి రామాలయంలో సోమవారం అయోధ్య రామచంద్రస్వామి అక్షతలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల మహబూబ్‌నగర్ నుంచి తీసుకొచ్చి ఇక్కడి ఆలయంలో ఉంచారు. వాటికి పూజల అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు అందజేసి వాటితో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు చేపట్టారు.

నవాబుపేట: మండల కేంద్రంలో శివాలయంలో అయోధ్య రామయ్య అక్షతల పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సుధాకర్, శ్రీకాంత్, వెంకటేశ్వరప్ప, శ్రీనివాస్, పాండుచారి, వీరేషం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: అయోధ్య రామమందిరం శ్రీరాముని అక్షతల వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రానికి చేరుకున్న అక్షతలను భక్తి శ్రద్ధలతో తీసుకెళ్లి స్థానిక శివాంజనేయ స్వామి దేవాలయంలో ఉంచారు. కలశాల్లో వీటిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నారాయణ, రాజేశ్వర్, అనంతయ్య గుప్త, గోపాల్, బాల్‌చందర్, పార్వతయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మహమ్మదాబాద్‌లో అక్షతల ఊరేగింపు

వైభవంగా దత్తాత్రేయ జయంతి



ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పూజలు చేస్తున్న భక్తులు

జడ్చర్ల టౌన్: పట్టణంలోని గంజ్ సమీపంలో ఉన్న దత్తమందిరం సోమవారం దత్తాత్రేయ నామస్మరణతో మార్మోగింది. ఆలయంలో దత్త జాగరణ సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఉదయం 5.30 నుంచి 3 గంటల పాటు మూలవిరాట్‌కు భక్తులచే పంచామృతాభిషేకం చేయించారు. 9 నుంచి 11 గంటల వరకు భక్తులతో పుష్పార్చన చేయించారు. భక్తుల పాటలతో డోలాహరణం (ఉయ్యాల సేవ) నిర్వహించి 12 గంటలకు దత్త హారతి నివేదించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటల నుంచి సత్యసాయి భక్త బృందంచే భజన, రాత్రి 8 గంటలకు హారతి నివేదించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శాంతి మంత్రంతో వేడుకలను ముగించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య హాజరై పూజలు చేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని దత్తమందిరంలోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గర్వించదగ్గ నాయకుడు వాజ్‌పేయి



చిన్నచింతకుంటలో నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

జడ్చర్ల టౌన్: దేశంలోని అన్ని వర్గాలు గర్వించదగ్గ నాయకుడు వాజ్‌పేయి అని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్ అన్నారు. వాజ్‌పేయి జయంతి పురస్కరించుకుని సోమవారం హౌసింగ్‌బోర్డు కాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రాజకీయాల్లోకి వచ్చిన ఆయన జీవితంలో అనేక ఆటుపోట్లు చూశారన్నారు. కేవలం ఒకే ఒక్క పార్లమెంట్ సీటు తక్కువగా ఉందని ప్రధాని పదవికి రాజీనామా చేసిన గొప్ప మహానుభావుడని అలాంటి నాయకుడు బీజేపీలో తప్ప మరే పార్టీలో ఉండరన్నారు. అంతకుముందు పట్టణంలోని కార్యాలయంలో నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, సీతారాం, నాగరాజు, నర్సింహులు, బాలకృష్ణ, మధు, సాహితిరెడ్డి, నరేష్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: వాజ్‌పేయి జయంతిని మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వద్ద నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నంబిరాజు, రమేష్, దశరథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

రోగులకు పండ్లు పంపిణీ

గండీడ్: వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బీజేపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పార్టీ మండలాధ్యక్షుడు ప్రభునాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చిత్రపటానికి పులమాలలు వేసి నివాళి అర్పించారు.

దేవరకద్ర: మండల కేంద్రంలో సోమవారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొండ ప్రశాంత్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, దేవన్న, చంద్రశేఖర్, కృష్ణంరాజు పాల్గొన్నారు.